విశాలాంధ్ర
చందా వివరాలు

దిన పత్రిక 15 పైసలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4-62	రు. 5-00
3 నెలలకు	13-86	15-00
6 నెలలకు	27-72	30-00
సంవత్సరమునకు	55-44	60-00

ఆదివారం సంచిక 18 పైసలు

VISALAANDHRA Phone No. 75301

ఉదయం

★★★ Regd No. 203

విశాలాంధ్ర

704222

సంపుటి 23 సంచిక 157 | విజయవాడ 3-9-73 సోమవారం | 4 పేజీలు 15 పైసలు

గుజరాత్‌లో ఒకప్రక్క వరదలు మరోప్రక్క దుర్భిక్షం

అహ్మదాబాదు, సెప్టెంబరు 2

గుజరాత్‌లో మూడింట రెండువంతుల ప్రాంతంలో వరదలవల్ల విపరీతమైన నష్టం సంభవిస్తూండగా సౌరాష్ట్రలో ఆరు జిల్లాలలో వర్షాభావంవల్ల తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడుతున్నాయని ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ చెప్పారు. వరదలనుండి యిప్పటికి 40 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రధాని శ్రీమతి గాంధీ లక్షరూపాయలు తక్షణ సహాయం మంజూరు చేశారు.

మైసూరు కాంగ్రెసు తుమ్ములాటలపై ఎస్.డి. శర్మ చర్చలు

బెంగళూరు, సెప్టెంబర్ 1

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్స్, ఏ. సి. సి. అధ్యక్షులు శ్రీ రంగనాథ్‌లు యీ రోజు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శంకర్ దయాళ్‌శర్మను విడివిడిగా కలుసుకుని గత శనివారం యం. పి. సి.సి. జనరల్‌బాడీ సమావేశంలో జరిగిన పరిణామాలను వివరించారు.

తిరువనంతపురం నుండి ఢిల్లీ వెళుతున్న శ్రీ శర్మ ఇక్కడ మూడు గంటలసేపు ఆగారు.

ప్రభుత్వానికి పార్టీకి సంబంధించిన అన్ని అంశాలపై చర్చించానని సమావేశానంతరం విలేకరులకు శ్రీ శంకర్‌దయాళ్ శర్మ చెప్పారు. తమ మధ్య తుమ్ములాటలున్నాయనటాన్ని శ్రీ ఉర్స్, శ్రీరంగనాథ్‌లు నిరాకరించారని అన్నారు.

కాంగ్రెసు అధ్యక్షునితో యింకా చర్చలు జరిపేందుకు రేపు ఢిల్లీ వెళుతున్నానని శ్రీ రంగనాథ్ అన్నారు.

ఢిల్లీలో ప్రధానమంత్రితో రెండు గ్రూప్‌లకు చెందిన మైసూరు పార్లమెంట్ సభ్యులు చర్చలద్వారా యీరోజు సంభాషణలకు ప్రాధాన్యతనున్నది. ముఖ్యమంత్రి అధికారాన్ని కిందపరిచేందుకు కాంగ్రెసుసంస్థను తాను ఉపయోగించుకుంటున్నట్లు ఆరోపిస్తూ 14 మంది యం. పి. లు ప్రధానమంత్రికి మెమొరాండం సమర్పించటం విభ్రాంతిని కలిగించిందని శ్రీ రంగనాథ్ అన్నారు.

వరంగల్ జిల్లాలో చెరువులకు గండ్లు

వరంగల్, సెప్టెంబరు 2

వరంగల్‌జిల్లాలో నాలుగువేల్ల చెరువుల కట్టలు తెగి 1200 హెక్టార్ల పొలాలకు నష్టం వచ్చినట్లు అంచనా వేయబడింది. జిల్లాలో ప్రధానంగా పొలాలు చెరువులపైనే ఆధారపడిఉంటాయి. ఇంకా 30 శాతం చెరువులలో నీరు రాలేదని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు చెప్పారు.

ఇలా ఉండగా వరంగల్ తాలూకాలో 14 చోట్ల, మహబూబాబాద్ తాలూకాలో మూడుచోట్ల, జనగామ తాలూకాలో 12 చోట్ల చిన్న చిన్న కుంటలు, చెరువుల కట్టలు తెగినట్లు అధికారయంతంగా తెలియవచ్చింది. గతవెల్లాళ్ళుగా కురిసిన వర్షాలవల్ల ఈ పరిస్థితి ఏర్పడింది.

భారతకు అమిన్ హామీ

కంపాలా, సెప్టెంబర్ 2

ఉగాండాలో తాము స్వాధీనం చేసుకున్న భారతీయుల ఆస్తులు. వ్యాపారాలకు నష్ట పరిహారం చెల్లిస్తామని అధ్యక్షుడు ఇదీ అమిన్ తెలిపారు.

రష్య సమస్య పరిష్కారంపై వచ్చేవారం ఢిల్లీలో చర్చలు

ఉభయప్రాంతాలనాయకులకుఆహ్వానం

హైదరాబాద్, సెప్టెంబర్ 2

ఆంధ్రప్రదేశ్ రాజకీయ సమస్య పరిష్కారంపై ఢిల్లీలో యీ నెల రెండవ వారంలో తిరిగి తాజా చర్చలు జరగ గలవని తెలియవచ్చింది.

డాక్టర్ మరి చెన్నారెడ్డిని ఢిల్లీలో చర్చలకు రావల్సిందిగా నిన్నరాత్రి టెలిఫోన్ ద్వారా ఆహ్వానించినట్లు తెలిసింది. శ్రీ చెన్నారెడ్డి తాను సెప్టెంబరు 3న ఢిల్లీ వస్తానన్నారు. అప్పటికి శ్రీమతి గాంధీ అల్జీర్స్‌లో అలీన దేశాల సభలకు హాజరై ఢిల్లీకి తిరిగివస్తారు.

శ్రీ చెన్నారెడ్డిని ఢిల్లీకి వెంటనే బయల్దేరి విమానంలో ఈ రోజే రావల్సిందిగా అహ్వానం వచ్చిందనీ అయితే చర్చలకు కొద్ది రోజుల ఆలస్యం అవటంవల్ల నష్టమేమీ లేదని శ్రీరెడ్డి అన్నారని తెలుస్తున్నట్లు యు. ఎన్. ఐ. వార్త అన్నది.

తాజా చర్చలకు ఆహ్వానాలు పొందిన వారిలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ వి. వి. నరసింహారావు, పేర్పాటు కాంగ్రెస్ నాయకులు సుబ్బారెడ్డి, బసిరెడ్డి, తెలంగాణా ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు రాజమల్లు, శ్రీ జె. పొక్కారావులు ఉన్నారని తెలుస్తున్నది.

విశాఖ లెక్చరర్లపై విద్యార్థుల దాడి

హైదరాబాద్, సెప్టెంబరు 2

పరీక్షలలో కాపీ చేసేందుకు అనుమతించనందున విశాఖపట్నంలో హింసాయుత ఘటనలకు పాల్పడిన విద్యార్థుల తరఫున ఆంధ్ర ప్రాంత ప్రభుత్వ కాలేజీ గజిటెడ్ టీచర్ల అసోసియేషన్, ప్రభుత్వ కాలేజీ టీచర్ల అసోసియేషన్ నేడొక ప్రకటనలో ఖండించాయి.

అసోసియేషన్‌ల ప్రధాన కార్యదర్శులు శ్రీ కె.యస్. నరసింహారావు, కె. నరసింహారావులు సంయుక్తప్రకటనచేస్తూకొంతమంది ఇన్‌విజిలేటర్లపై చెయ్యి చేసుకుని, ఇండ్లపై విద్యార్థులు దాడి చేశారని తెలియచేశారు. ఇటువంటి ఘటనలే కాపలిలో జరిగాయి.

రేపు గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్.సి. శర్మను కలుసుకుని ఇన్‌విజిలేటర్లకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తామని వారు తెలియచేశారు.

ఉత్తర గుజరాత్‌లో వరదలు

అహమ్మదాబాద్, సెప్టెంబరు 2

నర్మదా, మహి, శబర్మతి నదులు వరదలు ఒకవైపు తగ్గుముఖం పడుతుండగా ఉత్తర గుజరాత్‌లోని చిన్న నదులు సరస్వతి, బనాస్‌ల వరదలవల్ల బనస్కాంత జిల్లాలోని రెండు తాలూకాలలో అనేక ప్రాంతాలు మునిగిపోయాయి.

గుజరాత్ రవాణా మంత్రి శ్రీ గంగారామ్ రావాల్ అందచేసిన సమాచారం ప్రకారం మూడు కుటుంబాలు వరదలలో కొట్టుకు పోయాయి. మిగిలినప్రాంతాలనుండి యింకా వార్తలు అందలేదు.

ఈ నదీతీర ప్రాంతంలోని అనేక గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు బోట్లను ఉపయోగిస్తున్నారు.

నిన్న వివరిత నష్టాన్ని కలిగించిన శబర్మతినది ఈ రోజు తగ్గుముఖం పడుతున్నది. అయితే నది నీటిమట్టం యీ రోజు భారీవర్షాలవల్ల తిరిగిపెరిగే అవకాశంవున్నదని అధికారులు తెలియజేశారు.

బనస్కాంతలో వరదలకు గురైన ప్రాంతాలలో 140 ఇండ్లు కూలిపోయాయని శ్రీ రావాల్ అన్నారు.

శబర్మతినది వరదలవల్ల గాంధీనగర్‌లో నిన్న ముగ్గురు పిల్లలు కొట్టుకుపోయారు.

గోవిందరాజన్‌పై కోర్టులో కేసు

విజయవాడ, సెప్టెంబర్ 2

పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ గోవిందరాజన్‌పై అవినీతినిరోధకశాఖ అధికారులు నిన్న ఇక్కడ కోర్టులో కేసు నమోదు చేశారు.

అదాయానికి మించిన ఆస్తిని కలిగి వున్నారన్న నేరం విచారణకు కేసు పెట్టటం జరిగింది.

అవినీతి నిరోధక శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ శ్రీరామ్‌కుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ గోవిందరాజన్‌పై ఆరోపణల ప్రాథమిక విచారణపూర్తిచేసి, సమాచారాన్ని సేకరించిన తర్వాత కేసు నమోదు చేయటం జరిగింది.

ఏలూరులోని గోవిందరాజన్ ఇంట్లో పెద్ద మొత్తంలో కరెన్సీ నోట్లు అభరణాలున్న వని అనుమానించిన అవినీతి నిరోధకశాఖ అధికారులు ఆ భవనాన్ని తాము సోదాచేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది.

జాయింట్ డైరెక్టర్ శ్రీ శ్రీరామ్‌కుమార్, స్థానిక అవినీతి నిరోధకశాఖ డి. యస్. పి. దేశ్‌ముఖ్ ఏలూరు వెళ్ళారు.

పరి కొందరు పశ్చిమ గోదావరిజిల్లా ఉన్నతాధికారులు పెద్దమొత్తంలో లంచాలు తీసుకున్నారనే ఆరోపణలకు సంబంధించి సాక్ష్యాలతోకూడిన సమాచారం అవినీతి నిరోధకశాఖవారికి లభించినట్లు తెలుస్తున్నది.

అల్జీర్స్‌లో విదేశాంగ మంత్రుల సభ

అల్జీర్స్, సెప్టెంబరు 2

అలీనదేశాల విదేశాంగ మంత్రుల సభ నేడిక్కడ ప్రారంభంకానుంది.

అలీనదేశాల అధినేతల మహాసభ 5 వ శతేదీన ప్రారంభమవుతుంది. కాంబోడియా రాజ్యాధినేత హోదాలో రాజు నరోడమ్ సిహానొక్ రానున్నారు. సిహానొక్‌ను గుర్తించడానికి ఇండోనీషియావంటి కొన్ని దేశాలు అభ్యంతరం చెపుతాయని భావిస్తున్నారు.

అర్హంతైన అభ్యర్థిత్వంకూడా అంగీకరించబడింది. కాని దక్షిణ, పశ్చిమాఫ్రికా అలీనదేశాలగల దౌత్యసంబంధాల గురించి టాంజానియా, జాంబియా, సూడాన్‌లకు కొన్ని అభిప్రాయాలున్నాయి.

మాల్టాకు అనుమతి యిచ్చే సమస్యను సున్నితాంశ కమిటీ నేటి విదేశాంగ మంత్రుల సభకు వదిలివేస్తోంది. మాల్టాలో నాటో సైనిక స్థావరం ఉంది. అయితే దాని తొలగింపుకై మాల్టా పోరాడుతోంది.

అలీనదేశం అంటే ఏ సైనిక కూటమిలో ఉండకూడదనీ, విదేశీ సైనికస్థావరాలు ఆ దేశంలో ఉండరాదనీ నిర్వచనంలో చెప్పారు.

5 వ శతేదీ మహాసభకు పాలస్తీనా గెరిల్లా ప్రతినిధివర్గం రానుంది. వారి నాయకుడు యాసర్ అరాఫత్‌ను అల్జీరియా అధ్యక్షుడు బౌమెదిన్ ఆహ్వానించాడు. ప్రస్తుతం వారిక్కడ పరిశీలకులస్థాయి ఇచ్చారు. ప్రతినిధులుగా తమను గుర్తించాలని పాలస్తీనా విముక్తి సంస్థకోరుతోంది.

చైనాపార్టీపై మరింత పెరిగిన మావో పట్టు

టోక్యో, సెప్టెంబరు 2

చైనాలో నవరించబడిన పార్టీ నిబంధనావళి చైర్మన్ మావో నాయకత్వాన్ని సంఘటితంచేసి, భవిష్యత్ సమిష్టి నాయకత్వానికి పునాదివేస్తుందని అమెరికా వార్తాసంస్థ ఏ.పి. తెలుపుతోంది.

కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభ ముగిసిన రోజున (ఆగస్టు 28) నిబంధనావళికి సవరణలు ఆమోదింపబడ్డాయి.

ఇందులో మావో బోధనలు అనేకం చేర్చారు. దీన్ని ఇంగ్లీషు ప్రతిని నవచైనా వార్తాసంస్థ నిన్న ప్రకటించింది,

ఈ నిబంధనావళి మేరకు పార్టీ కేంద్ర సంఘాల నిర్మాణ స్వరూపంలో కూడా మార్పు వచ్చింది. కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో దాని స్థాయి సంఘానికి గతంలో ఒకే ఉపాధ్యక్షుడు (లిన్‌పియావో) ఉండగా ఇప్పుడు ఐదుగురు ఉపాధ్యక్షులున్నారు. వారిలో మావో, టౌ-ఎన్-లైల తర్వాత వాంగ్ హంగ్-వెన్ ఉపాధ్యక్షుడిగావున్నాడు. నిబంధనావళి సవరణపై నివేదికను ఆయనే యిచ్చారు.

షాంఘైచెక్స్‌టైల్‌పరిశ్రమనుండి ఆయన 10 వ మహాసభకు హాజరయ్యారు. వాంగ్ వయసు 30 ఏళ్లదాటి ఉంటుంది.

సవరించబడిననిబంధనావళి లిన్‌పియావో పేరు ప్రస్తావించలేదు. ఆయనను పార్టీ నుండి "శాశ్వతంగా" బహిష్కరించినట్లు 10 వ మహాసభ ప్రకటించింది.

ప్రక్షాళననుండి పవిత్రత

ఎప్పటికప్పుడు ప్రక్షాళన చేసి పార్టీని పవిత్రంగా ఉంచాలన్న మావో భావనను నూతన నిబంధనావళి చెప్పింది.

1966 నుండి 1969 వరకూ జరిగిన తొలగింపులు, బహిష్కరణలు "భవిష్యత్‌లో అనేకమార్లు జరపాలి" అని తెలిపింది.

"అవరించబడలేదని మార్క్సిస్టులన్నిగానీ, రివిజనిస్టులన్నికాదు. కృషి చేయ వలసినది ఐక్యతకోసంగానీ వీరికలూ, కుట్రల కోసం కాదు" అని "మంచితో నన్నిహిత సంబంధాల" అవసరం ఎంతైనా ఉందనీ నిబంధనావళి పొక్కిం చెప్పింది.

భారత - పాక్‌ల మధ్య మరో శిఖరాగ్ర సభ

బంగ్లాదేశ్‌నుగుర్తించటానికి అవరోధాల్లేవని భుట్టోవెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

పాక్ యుద్ధఖైదీలు, బెంగాలీలు, బెంగాలీ యేతరుల మార్పిడి పూర్తి అయినతర్వాత భారత పాక్ శిఖరాగ్రసభ తిరిగి జరగవచ్చునని పాక్ ప్రధాని భుట్టో చెప్పారు.

లండన్ పత్రిక గార్డియన్ విలేకరికి రావల్పిండిలో యిటీవల ఆయన ఇంటర్వ్యూ యిచ్చారు. బంగ్లాదేశ్ గుర్తింపుకు మార్గావరోధం యిప్పుడు తొలగిపోయిందని చెప్పారు. మొత్తంమీద 195 మంది పాక్ యుద్ధఖైదీలు ఒకే సమస్యలు పరిష్కారం కాకుండా తక్షణ గుర్తింపు జరగబోయేవన్నారు. గుర్తించే ముందు బంగ్లాదేశ్‌లోని బెంగాలీయేతరుల భవిష్యత్ గురించి మాకు కొన్ని వివరణలు కావాలి అని భుట్టో తెలిపారు.

జాతీయ విముక్తి పోరాటాలకు సోవియట్ అండ

మాస్కో, సెప్టెంబర్

జాతీయ విముక్తి, ఆర్థిక స్వాతంత్ర్యం సామాజిక ప్రగతికై పోరాడుతున్న ప్రజలందరికీ సోవియట్ అండ నిరంతరం ఉంటుందని కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రావ్దా నిన్న స్పష్టీకరించింది.

అల్జీర్స్ అలీనదేశాల మహాసభ సందర్భంగా ప్రావ్దా ఒక వ్యాసం ప్రచురించింది. అంతర్జాతీయ రంగంలో నేటి పరిస్థితి ప్రపంచమంతటికీ వ్యాపింపజేయ దానికి సోవియట్ కృషి చేస్తోంది. ఇది వర్తమాన దేశాల తెంతో ప్రాముఖ్యం గలది. సమస్త విస్తరణవల్ల ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలో మళ్ళీ యుద్ధాలు చెలరేగే ప్రమాదం విచారించబడుతుంది అని తెలిపింది.

దేశంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ముస్లింలు మారాలి

షేక్ అబ్దుల్లా పిలుపు

శ్రీనగర్, సెప్టెంబరు 2

దేశంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మారవలసిందిగా భారతదేశంలోని ముస్లింలకు షేక్ అబ్దుల్లా నేడు విజ్ఞప్తి చేశారు.

"ఈ దేశంలో మీరు జన్మించారు. పెరిగారు. అయితే మార్పులకు అనుగుణంగా మారటమంటే హక్కులకోసం పోరాటాన్ని మానుకోవటమనికాదు. మీ హక్కులకోసం మీరు పోరాడవలసిందే."

1947 లో సెక్యులర్ శక్తులకు దిక్సూచిగా నడిచేసిన కాశ్మీర్ "1973 ఆర్థిక డ్యూనీ" నుండి బయటకు పడవేసేదశలో యిప్పటికి వున్నదని అన్నారు.

ప్లెబిసైట్‌ఫ్రంట్ కార్యకర్తల రెండు రోజుల సమావేశంలో ప్రసంగిస్తూ భారత-పాకిస్తాన్‌ల విముక్తి 1947 లో కాశ్మీర్ అనుసరించిన సెక్యులర్ సంస్థాన అనుసరించటంలో వున్నదని అబ్దుల్లా అన్నారు.

భారతదేశానికి ప్రధాన శత్రువు మతోన్మాదం - అది హిందూ పతోన్మాదం కావచ్చు. ముస్లిం మతోన్మాదం కావచ్చు నన్నారు.

"భారతదేశం యిబ్బందిలోవుంటే దాని ప్రభావం వదలకుండా తప్పించుకోలేం. అలాగే పాకిస్తాన్ యిబ్బందిలో వుంటే భారతదేశంపై దాని ప్రభావం వుండక తప్పదు.

మనం మన ఇండ్లలో వుండవచ్చు. అయితే ముందుకు పోవాలంటే అందరం కలసి వస్తేనే తప్పదు.

స్వారంత్ర్యాన్ని సంపాదించేందుకు అందరం కలసి పోరాడాం. మన ఉమ్మడి మాతృభూమి ఒకటిగా వుంటుందనే ఆశతోనే అలా చేశాం. అయితే విచారకరంగా విభజింపబడ్డాం.

కాశ్మీర్ ప్రజలు యీ విభజనను వ్యతిరేకిస్తూనే వున్నారు. ఇప్పటికి కూడ చరిత్రలోని కృత్రిమ విభజన రేఖను గుర్తించనంటుంది నా మనసు అని అబ్దుల్లా అన్నారు.

రక్తపుపోటుపరీక్షకు ఆటోమాటిక్ పరికరం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

రక్తపుపోటు (బ్లడ్‌ప్రెషర్)) ఎంతఉన్నదీ చూచుకోడానికి మాటి మాటికీ డాక్టర్‌దగ్గరికి పరిగెత్తక తప్పదేమో, లేక డాక్టర్‌ను పిలిపించుకోవలసిమో వంటి ఇబ్బందులు పడనక్కర లేకుండా ఒక కొత్త సాధనం కనిపెట్టబడింది. డాక్టర్ సహాయంలేకుండా రోగే స్వయంగా తన రక్తపుపోటు ఎంతఉంటో ఈ సాధనంద్వారా తెలుసుకోవచ్చు. రిస్టు వాచీ లాటి సాధనం ఇది. రక్తనాళంగుండా ప్రవహించే రక్తం శక్తిన్నిబట్టి ఈ సాధనం రక్తపుపోటు ఎంతఉన్నది ఆటోమేటిక్‌గా ఒక కాగితంపై రికార్డుచేస్తుంది. ఒక డాక్టరు ఎంత జాగ్రత్తగా రక్తపుపోటును లెక్కగడతాడో ఎలక్ట్రానిక్‌గా పనిచేసే ఈ యంత్రంకూడా అంత కచ్చితంగా లెక్కకడుతుంది.

అతి ఎక్కువ రక్తపుపోటుఉండి పోటు వేగాన్నిబట్టి మందులతోను నిర్ణయించాల్సి ఉన్న రోగులు ఈ సాధనంద్వారాతమ రక్తపుపోటును తెలుసుకోడానికి వీలౌతుంది. ఒక అమెరికన్ సంస్థ దీన్నితయారు చేసింది.

30మంది పోర్చుగీస్ సైనికుల హతం

కొనాక్రీ (గినీ), సెప్టెంబరు 2

పోర్చుగీస్‌గినీ విముక్తిసేన గత రెండు వారాలలో 30 మంది పోర్చుగీసు కిరాయి సైనికులను హతమార్చింది. అనేక భారీ శతఘ్నులు, వరదలను స్వాధీనం చేసుకోవడమో, ధ్వంసం చేయడమో జరిగింది.

పోర్చుగీస్ గినీకేప్‌వర్డీదీవులస్వాతంత్ర్య పోరాట ఆఫ్రికాపార్టీ (పి. ఎ. ఐ. జి. సి) ప్రధాన కార్యదర్శి అరిస్టైడ్స్ పెరేరా విస్తృత విరుదల చేసిన ప్రకటన పై విషయం తెలిపింది. గినీ ప్రధానాయకుడు అమిల్‌కార్ క్బ్రాల్ హత్య అనంతరం పి. ఐ. జి. సి. ప్రధాన కార్యదర్శిగా పెరేరా గత జూన్‌లో జరిగిన పార్టీ మహాసభలో ఎన్నికయ్యారు.

పోర్చుగీస్ ఆక్రమణ సేనపై ఆగస్టు 20 వ తేదీన విముక్తి యోధులు పెద్ద దెబ్బ తీశారు. నాక్రామోర్స్ రంగంలో జరిగుల్-బిస్సారోల్‌పై పోర్చుగీస్ పాయుధ దళాలు వెళ్లాండగా జరిపిన దాడిలో 12 మంది సైనికులను విముక్తిసేన హతమార్చింది. అనేక మంది గాయపడ్డారు.

కంట్రోలు ధరకు అమూల్ స్ప్రే అమ్మకం

సికింద్రాబాద్‌లో

హైదరాబాద్, సెప్టెంబరు 1

విద్యార్థుల అధిక ధరల వ్యతిరేక కమిటీ పైలింగ్ స్కాడ్‌కు చెందిన కొంతమంది విద్యార్థులు సికిందరాబాద్‌లోని శారదా, మరొక జనరల్ స్టోర్స్‌లో 1250 టిన్నుల అమూల్ స్ప్రేను కంట్రోలు ధరకు అమ్మించారు. శ్రీయుతులు అజీజ్‌పాషా, సదానంద్ నాయకత్వాన పైలింగ్ స్కాడ్ విద్యార్థులు కొంత మంది మొదట ఈ షావులలో అమూల్‌స్ప్రేను కొనడానికి ప్రయత్నించారు. కాని యజమానులు బ్లాక్ మార్కెట్ ధరకే అమ్మడానికి సిద్ధపడ్డారు. దీనితో వారు టిన్నులను తీసుకొని కంట్రోల్ ధరలకు అమ్మించారు.

12 మంది స్కాడ్ విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో శ్రీయుతులు అజీజ్‌పాషా, నర్సింగ్‌రావు, రాజారెడ్డి, కృష్ణ, ప్రభాకర్ బాబు, యూనివర్సిటీ లా కాలేజి, న్యూసైన్స్ కాలేజీ, నర్సీ కాలేజీలకు చెందిన స్కాడ్ విద్యార్థులు ఉన్నారు.

బ్లాక్ మార్కెట్ ధరకు అమ్ముతున్న వ్యక్తులు స్వేచ్ఛగానే తిరుగుతున్నారు.

శ్రీయుతులు రాహుల్ ఎ. శాస్త్రి, జనవరాజులు నాయకత్వాన మరొక విద్యార్థుల స్కాడ్‌దళం సికిందరాబాద్‌లో 150 టిన్నుల అమూల్‌స్ప్రేను అమ్మారు.

వాల్ తీమ్‌కు సాదత్ స్వాగతం

కైరో, సెప్టెంబరు 2

బరాన ప్రధాన కార్యదర్శి వాల్‌తీమ్‌కు ఈజిప్టు అధ్యక్షుడు సాదత్ నిన్న ఇక్కడ స్వాగతం పలికారు.

ముందు అనుకున్నట్లుగా వాల్‌తీమ్, విదేశాంగమంత్రి జయత్‌ను కలుసుకోక ముందే సాదత్ స్వాగతం పలికి చర్చలు జరిపారు.

కాంగ్రెస్‌తో విలీన సమస్య లేదు

వీరేంద్రపాటిల్ వివరణ

హుబ్లీ, సెప్టెంబరు 2

కాంగ్రెస్, సిండికేటు విలీనమయ్యే అవకాశాలులేవని మైసూరు సిండికేట్ అధ్యక్షులు శ్రీ వీరేంద్రపాటిల్ తెలియచేశారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ శ్రీ కామరాజ్ మధ్య జరిగిన సంభాషణలను గురించి తనకు ఏమీ తెలియదని ఆయన పత్రికా విలేకరులతో అన్నారు.

బొంబాయిలో

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికల లాకౌట్

బొంబాయి, సెప్టెంబరు 2

ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌గొలుసు పత్రికల యాజమాన్యం బొంబాయిలోని తమ పత్రికలలో లాకౌట్ ప్రకటించింది, ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్‌లోని జర్నలిస్టుల సమ్మెవల్ల ఆ పత్రిక వెలువడలేదు.

జర్నలిస్టులు హఠాత్ సమ్మె ప్రారంభించారు బొంబాయి జర్నలిస్టుల యూనియన్ ప్రధాన కార్యదర్శి చిత్తరంజన్ అల్వా పై కొందరు ఉద్యోగులు దాడి చేసినట్టు ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్‌లోని ఎడిటోరియల్ కార్యాలయంలోనే యిది జరిగిందని తెలియవచ్చింది. అయిన అదే పత్రికలో జర్నలిస్టుగా పనిచేస్తున్నాడు.

నేడు ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్‌లోని రెండు యూనియన్‌లమధ్య విభేదాల కారణంగా ఘర్షణ జరిగిందని ఆ సందర్భంగా శ్రీఅల్వా వివరణకై ఇద్దరు పోలీసులను రప్పించారని. ఆ పోలీసుల సమక్షంలోనే అయనపై దాడి జరిగిందని తెలుస్తున్నది. సమ్మెవల్ల ఆదివారం పత్రిక వెలువడలేదని మేనేజ్‌మెంటు తెలిపింది.

బొంబాయి జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షులు శ్రీ దేశ్‌పాండే ఒక ప్రకటన చేస్తూ యీ ఘటన పట్ల విభ్రాంతిని ప్రకటించారు. ప్రభుత్వం వెంటనే చర్యతీసుకుని శాంతిసామరస్యాలను కాపాడాలని కోరారు.

తాలి వార్తలు

బొంబాయి, సెప్టెంబరు 1

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గొలుసు పత్రికలలో ఒకటైన ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్‌లో

పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరుకు చెందిన

హైద్రాబాదు, ఏలూరులలోని బ్యాంకు లాకర్లకు సీళ్ళు

హైదరాబాద్, సెప్టెంబర్ 2

పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ గోవిందరాజన్ బంగారం, కరెన్సీ నోట్లు పెద్ద ఎత్తున దాచారనే అనుమానంపై ఆదాయ పన్ను శాఖ, ఎత్రైజు శాఖల అధికారులు హైదరాబాదు బ్యాంకులో ఆయనకు చెందిన రెండు లాకర్లను, ఏలూరులోని బ్యాంకులో ఒక లాకర్‌ను సీల్ చేసినట్టు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఏలూరులోగల కలెక్టర్ అధికార గృహాన్ని సోదా చేయడానికి వారంట్‌కూడ సిద్ధంగా ఉందని శాఖచేసిఉన్న ఆయన ఇంటిచుట్టూ గూఢచారి పోలీసులు కావలా ఉన్నారని తెలుస్తున్నది.

ఇదిలా విజయవాడ సమీపంలో శ్రీ గోవిందరాజన్ కారును ఎత్రైజ్‌శాఖవారు పట్టుకుని బంగారు విగ్రహాలను స్వాధీనపర్చుకున్న సంగతి పాఠకులకు విదితమే. ఆయన ప్రస్తుతం వెంపుమీద మద్రాసులో ఉన్నారు.

మద్రాసులోని ఈయన మామగారు డాక్టర్ సౌందరరాజన్ ఇంటిని యిటీవల సోదాచేయగా దొరికిన 55 వేల రూపాయల కరెన్సీని అదాయపు పన్నుశాఖ ఆంధ్రప్రదేశ్ విభాగం స్వాధీన పర్చుకున్నట్టు చెప్పబడుతున్నది.

విజయవాడలో కారును సోదాచేసిన రోజు (28 వ తేదీ) రాత్రి మద్రాసులో అరవిందా మామగారిల్లు సోదా జరిగింది. ఇంట్లో కొత్త వందరూపాయల నోట్ల కట్టలు దొరికాయి. ఆ డబ్బు తన అల్లుడిదేనని తనకేమీ సంబంధం లేదని మామగారు వాఙ్మూలంలో చెప్పారు.

మద్రాసులోనే ఉన్న గోవిందరాజన్ అన్నగారుతిరువుమైలై దగ్గరనుండి కూడా పోలీసులు వాఙ్మూలం తీసుకున్నారు.

శ్రీ గోవిందరాజన్ మద్రాసు వచ్చాక ఆ డబ్బు తన తండ్రి ఆస్తిఅనీ, దాన్ని ముగ్గురు సోదరుల్ని సమంగా పంచుకోమన్నారని వాఙ్మూలంలో చెప్పారు.

అయితే గోవిందరాజన్ వాఙ్మూలాన్ని అతని అన్నగారు చెప్పిన దానికి దాదా తేడా వుంది. గోవిందరాజన్ తండ్రి శ్రీ రామ

మిగతా 3 వ పేజీలో

అంగవికలురకు ఉద్యోగాల్లో రిజర్వేషను : రాష్ట్రపతి సూచన

హైదరాబాద్, సెప్టెంబర్ 2

అన్ని సంస్థలలోనూగల ఉద్యోగాలలో కొంత శాతాన్ని అంగవికలు లైనవారికి రిజర్వు చేయాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు సూచించారు.

స్థానిక సరోజినీదేవి కంటి ఆస్పత్రిలో పిల్లల వార్డును ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు. అందులైనవారికి పునరావాసం కల్పించటానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వకపోవటంవల్ల అయన విధానాన్ని వ్యక్తం చేశారు.

అర్హత కలిగిన, విద్యావంతులైన అనేకమంది పురుషులు, స్త్రీలు ఉద్యోగం కోసం వేచిచూస్తున్న విషయం నాకు తెలుసు, విద్యార్హతలు కలిగి వున్న, శిక్షణ పొందిన అందులను అంగవికలులనే పాపతో ఉద్యోగాన్ని నిరాకరించటం తరచుగా జరుగుతున్నది అని ఆయనన్నారు.

ఇది చాలా విచారకరమైన విషయం. అంగవికలులైనవారున్నత్తిపట్ల తరుచుగా అసక్తి, క్రమశిక్షణ కలిగి వుండటంతో మంచి కార్మికులుగా నిరూపించుకున్నారు. వారి న్యాయమైన అవకాశాలను నిరాకరించితే వారు నిరాశ, నిస్పృహలకు లోనవుతారు అని ఆయనన్నారు.

పౌష్టికాహార ఉత్పత్తికి సూచన

వివిధ వయస్సుల్లోవుండే చేదపిల్లలకు అందుబాటులోవుండేవిధంగా పౌష్టికాహారాన్ని తయారు జేయాల్సిందిగా పౌష్టికాహార నిపుణులను రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి నేడిక్కడ కోరారు.

సరోజినీదేవి కంటి ఆసుపత్రిలో పిల్లల వార్డును పారంభోత్సవంచేసి, రాష్ట్రపతి విలేయానికి తిరిగి వెళుతూ, రేషన్ షాపులను సందర్శించారు.

గవర్నరు సలహాదారు శ్రీవి. కె. రావు, శ్రీ హెచ్. సి. శర్మలుకూడా ఆయన వెంట వున్నారు. రాష్ట్రపతి గిరి ఆయా రేషన్ షాపులలో దియ్యం తీసుకోడానికై నిలబడి వున్న ప్రజలతో మాట్లాడి, వారికి యిస్తున్న దియ్యం ఎలా వున్నదోకూడా పరిశీలించారు.

రేషన్ షాపుల సందర్శన

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి హిమాయత్‌నగర్ ప్రాంతంలోని రెండు రేషన్ షాపులు, సికిందరాబాదులోని ఒక రేషన్ షాపును హఠాత్తుగా వెళ్ళి సందర్శించారు.

సరోజినీదేవి కంటి ఆసుపత్రిలో పిల్లల వార్డును పారంభోత్సవంచేసి, రాష్ట్రపతి విలేయానికి తిరిగి వెళుతూ, రేషన్ షాపులను సందర్శించారు.

గవర్నరు సలహాదారు శ్రీవి. కె. రావు, శ్రీ హెచ్. సి. శర్మలుకూడా ఆయన వెంట వున్నారు. రాష్ట్రపతి గిరి ఆయా రేషన్ షాపులలో దియ్యం తీసుకోడానికై నిలబడి వున్న ప్రజలతో మాట్లాడి, వారికి యిస్తున్న దియ్యం ఎలా వున్నదోకూడా పరిశీలించారు.

##

విశాలాంధ్ర

1973 సెప్టెంబరు 3 సోమవారం

పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరేట్‌ను వస్సెంబ్లీ చేయాలి

పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ గోవిందరాజులు [illegible] ఆయన సాగించిన అవినీతి కార్యకలాపాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఆ జిల్లా కమ్యూనిస్టు నాయకులు డిమాండ్ చేశారు. శ్రీ వి. వి. గిరి హైదరాబాద్‌లో సమావేశం నిర్వహించినప్పుడు [illegible]

ప్రజలను దగ్ధపరిచేస్తూ దోపిడీదారులను ప్రోత్సహిస్తూ, ఉన్నత ధర్మాధికారులను అధికారులు కుట్రపన్నే ఎత్తివేతారుగా లక్ష్యపూర్వక సాంఘిక [illegible] ఎలా [illegible] తెలియజేశారు.

ఒకవైపున ఆకలి పనిస్థితిలో, అధిక ధరలతో ప్రజలు [illegible] శ్రమిస్తూ, పరిమితి [illegible] 50 వేల [illegible] విలువ ఎగుమతికి పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు అక్రమ పర్మిట్లు యిస్తున్నట్లు వినబడుతోంది.

అదేవిధంగా ఈ జిల్లాలో కార్మిక అక్రమ వసూలు [illegible] కొలతలు [illegible] చేయడం [illegible] ఎగుమతి చేస్తున్నారు. ఈ అక్రమ వసూళ్లలో కలెక్టరుకు Kickbacks భాగం సంక్రమిస్తున్నట్లు తెలుస్తుంది.

దీనికి విరుద్ధంగా కార్మికుల సమస్యలపైన కన్నెర్రజేసిన యజమాన్యం, ఎత్తివేత పద్ధతిలో సస్పెండ్ యజమాన్యం. యాజమాన్యం అక్రమ [illegible] కార్మికులను [illegible] కొనసాగిస్తూ వారి [illegible] ఎదుర్కొంటూ వారికి ఆర్థికపరమైన [illegible] కలిగిస్తున్నాయి.

[illegible] ప్రజలు, అక్రమార్జనపరులైన కార్మికులు [illegible] ప్రదర్శించుతున్న ఉదాసీన వైఖరి చూచువారికి కొంతయినా స్థితి కారణం.

[illegible] స్థానికంగా వ్యవహరించాలి. అక్రమ పద్ధతులు [illegible] అక్రమాలకు అరికట్టకుండా అవినీతి మూలాలకు చర్యలు తీసుకోవాలి.

సమాజాన్ని అవినీతిలో కుళ్ళింపజేస్తున్న వ్యవస్థను వెలికితీయడానికి కూడా సత్వరచర్యలు తీసుకోవలసి ఉన్నది.

సంక్షేప వార్తలు

[illegible]

[illegible]

[illegible]

ప్రభుత్వ క్షేత్రాలలో వ్యవసాయ కార్మికుల వేతనాల పెంపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

ప్రభుత్వసంస్థలలో వ్యవసాయపనులు చేసే కార్మికుల వేతనాలను హెచ్చిస్తూ ప్రభుత్వం ప్రకటించింది.

వివిధ ప్రాంతాలలోని నిపుణతలేని వ్యవసాయ కార్మికుల వేతనాలను రోజుకు రు. 3½ నుండి 5 రు. 15 వరకు నిర్ణయిస్తూ ప్రకటించారు.

ఈ పనిలో కొంతమేరకు నిపుణత కల్గిన వారు, బాగా నైపుణ్యం గలవారి వేతనాలు కూడా పెంచబడ్డాయి. ఈ నిర్ణయంవల్ల రక్షణ, వ్యవసాయ మంత్రిత్వ శాఖల క్రింద గల వ్యవసాయ క్షేత్రాలలో పనిచేసే కార్మికులకు లాభం కలుగుతుంది. ఆర్కియాలజికల్ సర్వేసులో పనిచేసే వారికికూడా లాభం కలుగుతుంది. ఇదివరకు నిపుణతలేని కార్మికుల కనీసవేతనాలు వివిధ ప్రాంతాలలో రోజుకు 2½ రు. నుండి 3 రు. 70 పైసల వరకు వుండేది.

దొంగ సన్యాసి

రాంచి, సెప్టెంబరు 2

ఆరు నెలలపాటు సొరంగపు శవంలో ఒక ఆలయంలో తిష్టవేసి ఆ తరువాత బంగారు విగ్రహాలను, పాత్రలను దొంగిలించుకు పోయిన ఒక మోసగాడ్ని పోలీసులు గయలో ఆగస్టు 28 న అరెస్టు చేశారు. ఆతడివద్ద నుండి బంగారం, వెండి పూతగల విగ్రహాలు, పాత్రలు స్వాధీన పర్చుకున్నారు.

ఈ దొంగసన్యాసి అదియం పూజారికి ఒక ఉత్తరం రాసిపెట్టి పారిపోయాడు.

"నన్ను గుర్తించేందుకు ఎలాటి ప్రయత్నం చేసినా నా మనుషులు నిన్ను తుంచి నీ శరీరాన్ని నదిలో పారేస్తారు. నేను కొన్ని వస్తువులు దొంగిలించి పోతున్నాను. మాయజమాని ఇంగ్లండులో ఉన్నారు. నేను భారత దేశంలో అతడి ముఖ్యప్రతినిధిని" అని ఆ ఉత్తరంలో దొంగసన్యాసి పెదిరించాడు. అయితే పారిపోయిన కొద్ది గంటలలోనే పోలీసులు అతణ్ణి అరెస్టు చేశారు.

5 గురు కార్మికుల అరెస్టు

విశాఖపట్నం, సెప్టెంబరు 2

కోరమండల్ ఫెర్టిలైజర్సు కార్మికుల సమ్మె నేటికి 13 వ రోజుకు చేరింది.

సమ్మె సందర్భంగా పోలీసులు 5 గురు కార్మికులను అరెస్టు చేశారు.

రేటూరు హైస్కూల్లో 100 శాతం ఉత్తీర్ణత

రేటూరు, సెప్టెంబరు 2

గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా రేటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులు ఆగస్టులో జరిగిన ఎస్. ఎస్. సి. పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణులయారు.

బ్యాంకు ఉద్యోగుల సమ్మె ఉపసంహరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1

కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి చొరవతో బరోడా బ్యాంకు మేనేజిమెంటు, బరోడాబ్యాంకు ఉద్యోగుల సమాఖ్య సమన్వయ కమిటీ ప్రతినిధుల మధ్య ఒప్పందం కుదరడంతో సెప్టెంబరు 4 వ తేదీన జరుగవున్న బ్యాంకు ఉద్యోగుల సమ్మెను బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ ఉపసంహరించింది.

బరోడా బ్యాంకులో ఉద్యోగుల అందోళన కూడా నేటితో ముగిసింది.

ప్రస్తుత అందోళన సందర్భంగా సస్పెండు అయిన ఉద్యోగులను తిరిగి పనిలో చేర్చుకొనడానికి మేనేజిమెంటు అంగీకరించింది.

శ్రీ గిరితో ఇద్దరు మాజీ మంత్రుల చర్చలు

హైదరాబాద్, సెప్టెంబరు 1

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని మాజీ మంత్రులు శ్రీయుతులు యం. వి. కృష్ణారావు, టి. అంజయ్యలు విడివిడిగా కలుసుకొని రాష్ట్రంలోని పరిస్థితిని వివరించారు.

రాష్ట్రంలోని శాంతి, భద్రతల పరిస్థితిని, ఆర్థిక పరిస్థితిని ఆయనకు తెలియజేశారు.

సమ్మెలు, లాకౌట్లపై మాట్లాడుతూ ప్రకటించాలని శ్రీ గిరి చేసిన సూచన పట్ల శ్రీ అంజయ్య హర్షం వ్యక్తం చేశారు.

ఉర్దూ టైప్ రైటింగ్ శిక్షణా కేంద్రం

ఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1

దేశంలోకెల్లా మొట్టమొదటి ఉర్దూ టైప్ రైటింగ్ శిక్షణా కేంద్రాన్ని ఢిల్లీలో నేడు కేంద్ర విద్యామంత్రి శ్రీ నూరుల్ హసన్ ప్రారంభించారు.

ఈ శిక్షణాకేంద్రం గాలిబ్ అకాడమీ ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడింది. ఈ కేంద్రానికి అత్యధ్వ అమ్మలో 53 శాతం డబ్బును విద్యాశాఖ మంజూరు చేసింది.

రాబీ పంటల పట్ల మిందే ఆశాభావం

వ్యవసాయ కార్యక్రమాలకు విద్యుత్ కొరత ఉండబోదని వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

రబీ పంటల కాలంలో దేశంలో 4 కోట్ల 80 లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి కావాలని వ్యవసాయ మంత్రిత్వశాఖ భావిస్తున్నది. దీని నుండి హెచ్చుగా కేంద్ర విద్యలకు సేకరించవచ్చునని ఆశిస్తున్నది.

ఈ విషయాన్ని కేంద్ర వ్యవసాయ స్టేట్ మంత్రి షిండే, రాష్ట్రాల వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్లు, రైతు రెజిస్టర్ల సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

రబీ పంటల ఉత్పత్తి పెంపుకై కేంద్రీకరించాలని శ్రీ షిండే విజ్ఞప్తి చేశారు.

రబీ పంటల - కాలంలో వ్యవసాయ కార్యక్రమాలకు విద్యుత్ లోటు ఏమాత్రం ఉండబోదని, వర్షాలు బాగా వర్షించటంవల్ల రబీ పంటలు బాగా పండే అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు.

రాష్ట్ర సాంకేతిక సిబ్బందులను రైతులు వినియోగించుకునేటట్లు కృషి చేయాల్సిందిగా వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

వచ్చే సంవత్సరంలో కొన్ని ప్రత్యేకమైన పెరైటీలలో ఎత్తనాల అవసరాలను తట్టుకొనే నిమిత్తం ఎత్తనాల ఉత్పత్తి కార్యక్రమాన్నికూడా రబీ కాలంలోనే ఊపొందించుకోవాలని కోరారు.

బెంగుళూరువద్ద పోలీసు కాల్పులు

ఘర్షణ పడుతున్న రెండు ముఠాలను చెదరగొట్టేందుకై

బెంగుళూరు, సెప్టెంబరు 1

ఇక్కడికి 50 కిలోమీటర్ల దూరంలో వున్న దొడ్డబల్లాపూర్‌లో ఒక వ్యక్తి కొత్త కాయాన్ని జనసంచారం పై రెండు ముఠాల మధ్య ఘర్షణ చెలరేగడంతో, వారిని చెదరగొట్టేందుకై పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపారు.

ఒక ఏనుగు విగ్రహం, దాని పున్న చోట చనిపోయిన వ్యక్తి కొత్తకాయాన్ని జనసంచారం చెయ్యడానికి ఎదిరించిన ప్రజల అభ్యంతరం తెలిపారు. రెండు ముఠాలకు చెందిన వారు సుమారు రెండు వేలమంది వరకు అక్కడ గుమిగూడడంతో ఉద్రిక్త పూరిత వాతావరణం ఏర్పరచింది. ఆ సమయంలో వారిని చెదరగొట్టేందుకై గాలిలోకి కాల్పులు జరిపినట్లు పోలీసు వర్గాల కథనం.

పోలీసులు మొత్తంపైన మూడు రౌండ్లు గాలిలోకి కాల్చారు.

అంతకు ముందు ఒక ముఠాకు ప్రజల పేరిట ముఠాపై దాడి చేయగా ముగ్గురు వ్యక్తులకు స్వల్పమైన గాయాలు తగిలాయి. ఒకముఠాలోని వ్యక్తులు రాళ్ళు విసరగా ఒక పోలీసుకు కూడా గాయాలు తగిలాయి.

చనిపోయిన వ్యక్తి కొత్త కాయాన్ని జననం చేసిన భూమి వివాదంలో వుంది. లోగడ యిదే విధమైన ఒక కేసు కోర్టులో వుంది.

అక్కడికి వెంటనే పోలీసు బలగాలను తరలించారు. డి. ఐ. జి. ఎ. ఆర్. నిజాముద్దీన్, డిప్యూటీ పోలీసు కమిషనరు తిప్పేశెట్టిగారుకూడా పోలీసు బలగాల వెంట వున్నారు. రాత్రికి పరిస్థితి అదుపులోకి వచ్చిందని పోలీసు సమాచారం అందింది.

పూడాన్‌లో తిరుగుబాట్లు

అణచివేస్తామని ప్రభుత్వం

పారిస్, సెప్టెంబరు 2

అధ్యక్షుడు గసాలీ నుమేరీ ప్రభుత్వాన్ని కూలదోయటానికి విసిరింపబడిన అతివాద, మితవాద రాజకీయ పార్టీ ఉన్నీ కలిసి "విచ్ఛిన్నకర చర్యలు" చేశాయనీ, వీటిని నిర్దాక్షిణ్యంగా అణచివేస్తామనీ సూడాన్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

రాజధాని ఖార్టూమ్‌లో రెండురోజులపాటు విద్యార్థులు సాగించిన ఉద్యమానికి వ్యతిరేకంగానున్న జరిగిన ఒకసభలో ఉపాధ్యక్షుడు మేజర్ జనరల్ మహమ్మద్ బాకిర్ ప్రసంగించారు.

కమ్యూనిస్టులు, ముస్లిం బ్రదర్ హుడ్ మూవ్‌మెంట్, ఇరాక్‌లో అధికారంలో ఉన్న సోషలిస్టు బాత్ పార్టీలతోపాటు కుట్ర సాగిస్తున్నాయని అయన ఆరోపించారు.

తమిళనాడులో కల్లుదుకాణాలు మూసివేత

మద్రాసు, సెప్టెంబరు 1

తమిళనాడులో మద్యపానం నిషేధాన్ని తిరిగి ప్రవేశపెట్టడంతో మొత్తం 7 వేల కల్లు దుకాణాలు మూతపడినాయి.

రాష్ట్రప్రభుత్వం ఆదాయాన్ని సమకూర్చుకొనేందుకు 1971 ఆగస్టులో మద్యపాన నిషేధాన్ని రద్దుచేసింది.

అక్కడ కల్లుఅమ్మకాలవల్ల రాష్ట్రప్రభుత్వానికి రు. 11 కోట్ల ఎక్సైజ్ పన్నుద్వారా ఆదాయం లభించింది.

ఇంతవరకు మద్యపాన నిషేధ చట్టాన్ని కఠినంగా అమలుపరచినట్లుగా పిర్యాదులు రాలేదని ఎక్సైజ్ కమిషనర్ శ్రీ అనంత పద్మనాభన్ పత్రికలవారికి తెలియజేశారు.

మద్య పాన నిషేధం విధించినప్పటికి కల్లుగీత పనివారం అసోసియేషన్ కల్లు గీతను మానుకొనేటట్లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

చట్ట దిక్కారణ జరిపే వ్యక్తులను తీవ్రంగా శిక్షించడం జరుగుతుందని కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

మొదటి దశగా కల్లుదుకాణాలను మూసివేయబడినాయని, యిందువలన సాధారణ దుకాణాల సంఖ్య పెంచే పనుస్కతలేదని అయన తెలిపారు.

వచ్చే సంవత్సరం నుండి సాధారణ దుకాణాలు కూడా మూసివేయబడతాయని ముఖ్యమంత్రి ప్రకటించారు.

సోవియట్ మెరుపుదాడి' చౌ బెదిరింపు

పెకింగ్, సెప్టెంబరు 1

సోవియట్‌మెరుపు దాడివల్ల చైనాప్రజలు ఆప్రమత్తులై ఉండాలని ప్రధాని చౌఎన్‌లై హెచ్చరించారు.

కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభకు సమర్పించిన రాజకీయ నివేదికలో "సామ్రాజ్యవాదం పాగింపబోయే దూకుడు యుద్ధానికి, ముఖ్యంగా సోవియట్ రివిజనిస్టు సోషల్ సామ్రాజ్యవాదం మనదేశంపై చేయబోయే మెరుపుదాడికి మనం పూర్తిగా సన్నద్ధమై ఉండాలి" అన్నారు.

అయన అమెరికాకుకూడా విమర్శించారు. అయితే ఆ విమర్శను సాధారణ పదజాలంలో చేశారని రాయిటర్ విలేకరి రాస్తున్నారు. అమెరికా చైనా సంబంధాలు "కొంతవరకు" మెరుగయ్యాయని చెప్పారు.

"చైనా సోవియట్ సరిహద్దు వివాదం శాంతియుతంగా, సంప్రదింపుల ద్వారా, ఎలాంటి చెదిరింపులు లేకుండా పరిష్కారం కావాలి" అని తెలిపారు. సోవియట్ నాయకత్వాన్ని ఉద్దేశించి - "ప్రపంచంలో ఉద్రిక్తతలు సడలించాలని మీకు అత్యంత ఆసక్తి ఉంటే ఒకటి రెండు పనులు చేసి మీ చిత్తశుద్ధి ప్రదర్శించుకోరాదా? - ఉదాహరణకు జెకోస్లావేకియా, మంగోలియాల నుండి మీ సాయుధ దళాలు ఉపసంహరించండి. జపాన్ ఉత్తరాన ఉన్న 4 దీవులనూ జపాన్‌కు తిరిగి యివ్వండి" అన్నారు. "చైనా సోవియట్ సంబంధాల మెరుగుదలకు, ప్రపంచ ఉద్రిక్తతల సడలింపుకూ మేము నిర్దిష్టంగా ఉన్నామని మావో దానికి మహా కుడ్యం (గ్రేట్ వాల్) ఉత్తరాన ఉన్న భూభాగమంతటినీ సోవియట్ రివిజనిస్టులకు కట్టబెట్టాలా" అని ఆయన ఒక ప్రశ్న వేశారు.

"మామీద దాడి జరగనిదే మేము దాడి చేయం. దాడి జరిగితే అవ్యతరగా ఎదురు దాడిచేస్తాం. ఇది మా సూత్రం! మేము చెప్పదలచుకున్నది అదే!" అన్నారు.

ధరల స్థిరీకరణకు దేశరక్షణ నిబంధనలు అవసరం లేదట

— కరుణానిధి

మద్రాసు, సెప్టెంబరు 1

ఇతర రాష్ట్రాలలోలాగా తమిళనాడులో దేశ రక్షణ నిబంధనల క్రింద అత్యవసర వస్తువుల ధరలను నిర్ణయించకపోవడం అవసరం లేదని ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి వేడిక్కుడ అన్నారు.

దేశరక్షణ నిబంధనల క్రింద అత్యవసర వస్తువుల ధరలను నిర్ణయించిన రాష్ట్రాలలో కంటే తమిళనాడులో ధరలు తక్కువగా వున్నాయని అయన చెప్పారు. దేశరక్షణ నిబంధనలను వర్తింపచేసిన రాష్ట్రాలలో, ధరలు నిర్ణయించబడిన అనంతరం వస్తువులు అభ్యంకావటంలేదని అయన అన్నారు.

ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యలవల్ల అత్యవసర వస్తువుల ధరలు తగ్గాయని అయన అన్నారు.

పప్పుధాన్యాలు, మానెదరలు తగ్గింపుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను ముఖ్యమంత్రి ప్రకటించినపుడు వ్యతిరేక పక్షాల సభ్యులు సమాధానంగా అయన పై విషయం తెలియచేశారు.

అమ్మకంపన్ను వసూలుచేసి గోధుమలను మినహాయించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినట్లు అయన తెలిపారు.

వేడుకగ మానెపై అమ్మకం పన్నును ఒకేసారి 3½ శాతం విధించడం జరిగిందని యిదే విధానాన్ని యితర పదార్థాలపైకూడా వర్తింపచేయటం జరుగుతుందని చెప్పారు. ఈ విషయంలో అవసరమైన ఉత్తర్వులు జారీచేయబడతాయన్నారు.

నూనె పప్పు ధాన్యాలకు సంబంధించి వరిమిల లాభాలే కల్లుగీసేవుంటేందుకు మిల్లు యజమానులు అంగీకరించారని అయన తెలిపారు.

రాష్ట్ర ఆహార మంత్రితో మిల్లుయజమానులు నిన్న జరిగిన చర్చలలో ఒక అంగీకారం కుదిరిందన్నారు.

వస్తువుల ధరలను ప్రతివారం పౌర సరఫరాశాఖ సమీక్షిస్తుందని, అక్రమాలకు పాల్పడిన వ్యాపారులపై తగు చర్యలు తీసుకుంటుందని అయన తెలిపారు.

పారిజాతుల భూములు

భూస్వాముల ఆక్రమణ దర్యాప్తు జరపాలని

కేంద్ర మంత్రి సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1

ఉత్తర ప్రదేశ్‌లోని అనేక జిల్లాలలో హరిజనులకు కేటాయించిన భూములను భూస్వాములు, ఉన్నత కులాలకు చెందిన వారు ఆక్రమించినట్లు వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరిపేందుకు ఒక కమిషన్ నియమించాలని కేంద్ర ఉప గనులశాఖ డిప్యూటీ మంత్రి శ్రీనుఖచేవ్ ప్రసాద్ నేడు సూచించారు.

యు. పి. లోని 12 జిల్లాలలో పర్యటించి ఇక్కడకు వచ్చిన అనంతరం పత్రికల వారితో మాట్లాడుతూ, కానుపుర్కుడకు వెళ్ళినా తమకు కేటాయించిన భూములను భూస్వాములు, ఉన్నత కులాలవారు ఆక్రమించారని హరిజనులు తనకు చెప్పారని ఆయన తెలిపారు.

త్వరలో కాను ప్రధాన మంత్రిని కలుసుకొని విచారణ కమిషన్‌ను నియమించవలసిందిగా కోరగలనని ఆయన తెలిపారు.

హరిజనుల ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం మెరుగుపడలేదనీ, భూస్వాములు, ఉన్నత కులాలవారు హరిజనులపై దురాగతాలు జరుపుతూనేవున్నారని ఆయన చెప్పారు.

